## క్లుప్తంగా

### కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

కథలాపూర్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటలకు మద్దతు ధర లభిస్తుందని వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం రాత్రి కథలాపూర్ మండలం తాం డ్ర్యాల గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, సర్పంచ్ గడిల గంగప్రసాద్, వైస్‌ఎంపీపీ కిరణ్‌రావు, ఏపీఎం నరహరి, మార్కెట్ డైరెక్టర్లు గంగారావు, సబ్బని గంగు, పాలెపు రాజేశ్, మహిళలు పాల్గొన్నారు.

### గొల్లపల్లి రైతు డిపోలో ఏవో ఆకస్మిక తనిఖీ



రైతు డిపోలో తనిఖీ చేస్తున్న ఏవో కరుణ

గొల్లపల్లి: మండలకేంద్రంలోని సుస్థిరత వ్యవసాయ రైతుడిపో యజమాని రాకేష్ షాపులో వ్యవసాయ అధికారిణి కరుణ సోమవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. పురుగుల మందు నాణ్యతను పరిశీలించారు. ఫర్టిలైజర్ రికార్డులు తనిఖీ చేయగా సరైన వివరాలు లేకపోవడంతో ఎరువుల కొనుగోళ్లు నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారు.ఎరువులు,పురుగుమందుల క్రయ విక్రయాలు, నిల్వల రికార్డులు నమోదు లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు లక్కీడ్రాల పేరిట అమాయక రైతులను మభ్యపెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఆలయాల అభివృద్ధికి కృషి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల: రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. కొడిమ్యాల మండలంలోని శనివారంపేటలో రూ.10 లక్షల సీజీఎఫ్ నిధులతో నిర్మించే పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచ్ ఎల్లవ్వ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్‌విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగారావు, బండ రవీందర్‌రెడ్డి, పోలు నాయకులు కోరండ్ల నరేందర్‌రెడ్డి, పర్లపల్లి ప్రసాద్, అంకం రాజేశం వెంకటేశ్‌గౌడ్, తిరుపతి, తునికి నర్సయ్య, జగన్ మోహన్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

### 'ప్రజావాణి'లో కేవలం ఐదుగురే



ప్రజావాణికి హాజరైన అధికారులు

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఐదుగురు మండలస్థాయి అధికారులు మాత్రమే హాజరయ్యారు మిగితా శాఖల అధికారులు హాజరు కాలేదు. ఈ ప్రజావాణికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని తహసీల్దార్ మహేశ్వర్ తెలిపారు. ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి ఆయాశాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా కొంతమంది అధికారులు హాజరవుతున్నారు.

### భగవద్గీతతో ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుంది



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

రాయికల్: భగవద్గీత చదివితే ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుందని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఈనెల 17 నుంచి 30వ తేదీలోపు నిర్వహించే గీతజ్ఞాన యజ్ఞం కార్యక్రమాన్ని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ గండ్ర రమాదేవి, గీతాసత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఛత్రపతి, పట్టణఅధ్యక్షుడు శివకుమార్, నాయకులు వెంకటరమణ, జనార్దన్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నగిల్లిన ఆశలు

- పడిపోయిన మక్కల ధర
- క్వింటాల్ రూ. 2,200 నుంచి రూ.1850 తగ్గిన ధర
- అయోమయంలో అన్నదాతలు
- దళారుల చేతిలో మోసపోతున్న వైనం
- అప్పటికప్పుడు నగదు చెల్లిస్తే రూ.100కి 2చొప్పున వడ్డీ కట్‌చేసి చెల్లిస్తున్న దళారులు
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతుల డిమాండ్



రైతుల కల్లాల వద్ద పొట్టుతీయని కంకులు

ఇబ్రహీంపట్నం: రైతులు పండించిన పంటలు అమ్మేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో పాటు గిట్టుబాటు ధర లేక రైతులు దళారులను నమ్ముకుంటున్నారు. దీంతో తక్కువ ధరకు వారికి పంటలు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు పండించిన మక్కలకు ప్రభుత్వ మద్దతు ధర కింటాల్‌కు రూ.1,960 చెల్లిస్తుండగా మక్కలను కొనుగోలు కేంద్రాలకు తరలించకుండానే దళారులు మొదటగా క్వింటాలుకు రూ.2,200 చెల్లించి తర్వాత ధరలు తగ్గిస్తూ దళారులు కుమ్మక్కై నేడు క్వింటాలుకు రూ.1,850 చొప్పున కొనుగోలు చేస్తుండడంతో రైతులు అయోమయంలో పడుతున్నారు.

**ఈ యాసంగిలో 6,550 ఎకరాల్లో మొక్కజొన్నసాగు**

ఈ యాసంగిలో మండలంలోని రైతులు అత్యధికంగా 6,550 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేశారు. గతేడాది యాసంగిలో 3,900 ఎకరాల్లో సాగుచేయగా అత్యధికంగా ఈ యాసంగిలోనే మొక్కజొన్నసాగుకు రైతులు మొగ్గుచూపారు. ఈ వర్షకాలంలో 7,854 ఎకరాల్లో సాగుచేయగా వర్షకాలంలోనే పండించిన మక్కలకు దళారులు క్వింటాలుకు రూ.2వేలు చెల్లించి కొనుగోలు చేశారు. ఒక్కసారిగా ధరలు పడిపోవడంతో రైతులు నష్టపోతున్నామని వాపోతున్నారు. మండలంలో ఇంకా 40 శాతం మక్కలు రైతుల కల్లాల వద్దే ఉంది. ధరలు పెరుగుతాయోనని ఆశతో మక్కలను పట్టించకుండా, అమ్ముకోకుండా నిల్వచేసిన రైతులకు నేడు నిరాశ మిగిలింది.

**కొనుగోళ్లు ప్రారంభించాలి**

దళారులు ప్రభుత్వ మద్దతు ధర కన్న తక్కువకు కొనుగోలు చేస్తున్నందున ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర చెల్లించాలని కోరుగుతున్నారు. దళారులు రైతులు అమ్మిన మక్కలకు వెంటనే డబ్బులు చెల్లించకుండా 100కి 2 చొప్పున వడ్డీ కట్ చేసి ఇస్తున్నారు. దళారుల చేతిలో అటు ధరలో, ఇటు డబ్బుల చెల్లింపులో రైతులు నష్టపోతున్నారు.



రైతుల వద్ద మక్కలను కొనుగొలు చేసి తూకం వేస్తున్న దళారులు

**నష్టపోతున్నాం**



దళారులు మక్కలకు క్వింటాలుకు రూ.2,200 మొదటగా చెల్లించి ఒక్కసారిగి క్వింటాలుకు రూ.1850 చొప్పున కొంటున్నారు. దీంతో రైతులకు తీవ్ర నష్టం కలుగుతోంది. దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారు. నేను 2 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేసిన ఇంకా మక్కలను అమ్మలేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తుందేమోనని ఎదురుచూస్తున్నా.

– లక్కం శ్రీనివాస్, రైతు, ఇబ్రహీంపట్నం

**కొనుగోళ్లు ప్రారంభించాలి**



దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి. మద్దతు ధర చెల్లించి మక్కలు కొనుగోలు చేస్తే రైతులకు కొంత ఉపమశమనం కలుగుతుంది.

– గడ్డం సంజీవరెడ్డి,రైతు, కొమటికొండాపూర్

**ఆదేశాలు రావాలి**



మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తాం.

– దీపిక, ఏవో, ఇబ్రహీంపట్నం

# చిన్నారుల్లో విద్య, నైపుణ్యం పెంపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్



ప్రీస్కూల్‌డే వేడుకలకు హాజరైన విద్యార్థులు

జగిత్యాలరూరల్/రాయికల్/వెల్గటూర్/మేడిపెల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల్లో విద్య, నైపుణ్యం పెంచాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జె.లావణ్య అన్నారు. సోమవారం జగిత్యాలరూరల్ మండలం తాటిపల్లి అంగన్‌వాడీ–2 కేంద్రంలో, రాయికల్ మండలంలోని కొత్తపేట ఒడ్డెరకాలనీ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో, వెల్గటూర్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ మురళిగౌడ్ ఆధ్వర్యంలో, మేడిపెల్లి మండలంలోని కట్లకుంట, కొండాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధరకాల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జీపీ పాలకవర్గ సభ్యులు, సర్పంచులు న్యాడెం రత్నమాల, వెంకమ్మ, అభిలాష్, ఉపసర్పంచ్ సుజాత, శంకర్, ఎంపీటీసీ శ్రీనివాస్, సూపర్‌వైజర్ పద్మావతి, భాగ్యలక్ష్మి, రాధ అంగన్‌వాడీ టీచర్లు శంకరమ్మ, మల్లీశ్వరి, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త సుజాత శిరీష హెచ్‌ఎం జయ ఏఎన్‌ఎం జయప్రద, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల భువనేశ్వర్ టూర్



భువనేశ్వర్‌లో వేస్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్ పరిశీలిస్తున్న తెలంగాణ మున్సిపల్ అధికారులు

కోరుట్ల: మానవ వ్యర్థాల రీసైక్లింగ్, వృథా నీటి వినియోగం, కమ్యూనిటీ శానిటేషన్ తదితర అంశాలపై మున్సిపాల్టీలకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన భువనేశ్వర్ స్టడీ టూర్‌కు తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక కార్పొరేషన్, ఐదు మున్సిపాల్టీలను ఎంపిక చేశారు. స్టడీ టూర్‌కు ఎంపిక చేసిన మున్సిపాల్టీల్లో కోరుట్ల, సిరిసిల్ల, ఫీర్జాదీగూడ, నల్గొండ, సిద్దిపేట, వరంగల్ కార్పొరేషన్‌లు ఉన్నాయి. సోమవారం నుంచి బుధవారం వరకు నిర్వహించే ఈ స్టడీటూర్‌కు ఆయా మున్సిపాల్టీల నుంచి కమిషనర్లు, శానిటేషన్ అధికార యంత్రాంగం ఒడిశాలోని భువనేశ్వర్, పూరి మున్సిపాల్టీల్లో పర్యటించనున్నారు. ఈ స్టడీ టూర్‌లో భాగంగా మానవ వ్యర్థాల రవాణా, నిల్వ, రీసైక్లింగ్, వంటింట్లో వాడే వృథానీటిని ఎలా సద్వినియోగం చేయాలనే అంశాలతో పాటు గ్రేవాటర్, బ్లాక్ వాటర్‌పై అవగాహన కల్పించనున్నారు. పారిశుధ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు ఆయా మున్సిపాల్టీల్లో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై తెలంగాణ నుంచి వెళ్లిన మున్సిపల్ అధికార యంత్రాంగానికి అవగాహన కల్పించే రీతిలో పర్యటనలు నిర్వహించనున్నారు. కోరుట్ల మున్సిపల్ నుంచి కమిషనర్ ఆయాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మహేశ్ ఈ టూర్‌లో పాల్గొంటున్నారు.

## తాగునీటి సమస్యలపై ఆరా



చర్చిస్తున్న మున్సిపల్ అధికారులు

ధర్మపురి: వేసవి సందర్భంగా పట్టణంలో తలెత్తుతున్న తాగునీటి సమస్యపై చైర్‌పర్సన్ ఆరా తీశారు పట్టణంలోని 8,9 వార్డుల్లో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, కమిషనర్ రమేశ్, సిబ్బంది పర్యటించారు. నల్లాల ద్వారా వస్తున్న నీళ్లు సరిపోతున్నాయా లేదా ప్రతీరోజు నల్లా నీరు వస్తోందా లేదా అంటూ వార్డుల్లోని సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య తలెత్తితే మున్సిపల్ అధికారులకు తెలపాలన్నారు. ట్యాంకర్ల ద్వారా నీరందిస్తామని తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ రామన్న, కౌన్సిలర్లు, సిబ్బంది ఉన్నారు.

**నేడు మున్సిపల్ కార్యాలయంలో వేలం...**

ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో నేడు 10:30 గంటలకు శనివారం సంత, రోజువారి సంతకు వేలం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ కోరారు.

# బూత్‌స్థాయి కార్యకర్తలే బీజేపీ బలం

- కేంద్ర పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్



సమావేశంలో పాల్గొన్న ప్రభాకర్

మల్లాపూర్: గ్రామాలు, పట్టణాల్లోని బూత్‌స్థాయి కార్యకర్తలే బీజేపీ బలమని, వారి కృషితోనే రాష్ట్రంలో అధికారం చేపడతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని సిరిపూర్, చిట్టాపూర్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన స్వశక్తికరణ్ అభియాన్ సమీక్ష సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణతో కలిసి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని, నాయకులు, కార్యకర్తలు కేంద్ర పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జిలు కోట రమేశ్, దండుగుల అంజిరాజ్, బూత్ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, సీమల ప్రశాంత్, రాజలింగం, బూస భూమేశ్వర్, నాయకులు అల్లెపు గౌతం, బొడాల నరేశ్, ఏనుగు రాజరెడ్డి, జక్కుల గంగన్న, గంగుల రాజేందర్, తిరుపతి, మాధవరెడ్డి, సురేశ్‌రెడ్డి, సాయికుమార్, నంగి సాయన్న, జక్కని కుందన్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బుగ్గారం: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బుగ్గారం జెడ్పీటీసీ బాదినేని రాజేందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం బుగ్గారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 28 మంది లబ్ధిదారులకు రూ.10,14000 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. సర్పంచ్ మూల సుమలత, వైస్‌ఎంపీపీ సుచేందర్, కో ఆప్షన్ సభ్యుడు రహమాన్ నాయకులు పాల్గొన్నారు.

# చర్యలు తీసుకోండి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గీతకార్మికులు

కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామశివారులో కల్లు కుండలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌కు గీతకార్మికులు సోమవారం వినతిపత్రం అందించారు. గీతవృత్తిని నమ్ముకుని జీవిస్తున్నామని.. కల్లు కుండలు ధ్వంసం చేస్తుండడంతో పాటు ఈతకల్లులో విష పదార్థాలను గుర్తుతెలియని వ్యక్తులు కలిపినట్లు తహసీల్దార్‌కు వివరించారు. కార్యక్రమంలో గీతకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్, మండల ప్రతినిధి వన్నెల రాజాగౌడ్, సురిగి వెంకటేశ్, శ్రీనివాస్, మహేశ్, శంకర్, నాగేశ్ పాల్గొన్నారు.

## రంజాన్ కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న అర్బాజ్

కోరుట్ల: పట్టణంలోని 22వ వార్డులో మైనార్టీ యూత్ ప్రధానకార్యదర్శి ఎండీ. అర్బాజ్ ఆధ్వర్యంలో సోమవారం రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్బాజ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య సూచనతో రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎండీ. అక్కు, వజ్జు, యాసిర్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలు ధరించి కార్యదర్శుల నిరసన



రాయికల్: సమ్మెనోటీస్ అందిస్తున్న కార్యదర్శులు



కథలాపూర్: సమ్మెనోటీస్ ఇస్తున్న కార్యదర్శులు

కోరుట్లరూరల్/రాయికల్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించని యెడల ఈనెల 28నుంచి సమ్మెకు వెళతామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం నల్లబ్యాడీలు ధరించి నిరసన తెలిపి విధులకు హాజరయ్యారు. నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలం ముగియడంతో తమను రెగ్యూలర్ చేయాలని డిమాండ్‌చేశారు. పంచాయతీ కార్యదర్శులును ఔట్‌సోర్సింగ్‌లోకాకుండా ప్రభుత్వ పరీక్షా విధానంలో భర్తీచేయాలన్నారు. తమ పోస్టులతో పాటు, ఇప్పటికే ఔట్‌సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నుంచి సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. రాయికల్ ఎంపీడీవో గంగ సంతోష్‌కుమార్‌కు, కథలాపూర్ ఎంపీడీవో జనార్దన్‌కు, కోరుట్ల ఎంపీడీవో నీరజకు, బీర్‌పూర్‌ఎంపీడీవో మల్లారెడ్డి, సారంగాపూర్ సూపరింటిండెంట్ పద్మలతకు సమ్మెనోటీసులు అందించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న గల్ఫ్‌మిత్రులు

మల్లాపూర్: మండలకేంద్రంలో నిరుపేద బాధిత కుటుంబానికి సోమవారం ఖత్తర్ సేవాసమితి ఆధ్వర్యంలో రూ.12వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. గ్రామానికి చెందిన గల్ఫ్ బాధిత కుటుంబాలకు, నిరుపేదలకు అండగా నిలిచేందుకే ఖత్తర్ సేవాసమితి ఆధ్వర్యంలో మిత్రులంతా కలిసి అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన సూర సోమేశ్ గత నెలలో మృతి చెందడంతోఆకుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సోమేశ్ కుటుంబానికి ఖత్తర్ సేవాసమితి ఆధ్వర్యంలో తమవంతు సహకారంగా రూ.12వేలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఖత్తర్ సేవా సమితి అధ్యక్షుడు మారుతి, మిత్రబృందం శేఖర్, బోదాసు పాపయ్య ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, నాయకులు శ్రీధర్, బొలుమల్ల నవీన్, దివాకర్, మహేశ్, రాజన్న, శ్రీనివాస్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ విద్యార్థులు సీవీ.రామన్ యంగ్ జీనియస్ అవార్డు 2023లో అత్యంత ప్రతిభ కనబర్చారు. సుచరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీవీ.రామన్ ఒలంపియాడ్ లెవల్‌లో పోటీలు నిర్వహించగా వీరు అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమస్థానంలో నిలిచారు. ఇందులో బి.సాయి రాష్ట్రస్థాయిలో రెండోస్థానం, మనోజ్ఞ, పావని, నిఖిలేశ్, శ్రీపాద ఉన్నారు వీరు సోమవారం ఇండియా ఫౌండేషన్ చైర్మన్ కిరణ్ సినీనటుడు అడవిశేషు చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనిక విద్యార్థులను అభినందించారు.

## బ్రిడ్జి పనులు ప్రారంభం



బ్రిడ్జి పనులకు ముగ్గుపోస్తున్న సర్పంచ్, డీఈ

కథలాపూర్: మండలంలోని తుర్తి గ్రామశివారులో రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగికి వెళ్లే రోడ్డులోని ఒర్రె వద్ద బ్రిడ్జి నిర్మాణం పనులను సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. బ్రిడ్జి నిర్మాణానికి పంచాయతీరాజ్‌శాఖ నుంచి రూ.64 లక్షలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వర్షకాలంలో తుర్తి గ్రామస్తులు రుద్రంగికి వెళ్లడానికి ఇక్కట్లు తొలగిపోతాయన్నారు కార్యక్రమంలో పంచాయతీరాజ్‌శాఖ డీఈ గోపాల్, ఏఈ వేముల ఆదిత్య, సర్పంచ్ కొలకాని శేఖర్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న అధికారులు

ధర్మపురి: మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం రీడింగ్‌రూం, ప్రహరీ నిర్మాణానికి సోమవారం ఉమ్మడి జిల్లా డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్టిబాబు, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, సర్పంచ్ పులిశెట్టి మల్లేశం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భీమన్న, ఎంపీటీసీ గంగాధర్, గౌడ సంఘం నాయకులు బండి సుధాకర్ గొల్లపెల్లి సత్తయ్య, ఆకుల సత్తయ్య, కోల రవి తదితరులున్నారు.

# సమాజాభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకం




విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

మల్యాల: విద్యార్థులకు అన్నివసతులు కల్పించి వారిలోని సృజనాత్మకత వెలికి తీయాలని సమాజాభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా 320జీ లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ ఆర్.నారాయణరెడ్డి అన్నారు. మల్యాల మండలంలోని ఆల్ఫోర్స్ ఈటెక్నో పాఠశాలలో కరీంనగర్ లయన్స్‌క్లబ్, శాతవాహన, ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు సంయుక్తంగా లయన్స్ క్యాస్ట్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు రాత పరీక్షలు నిర్వహించడంతోపాటు, మానసిక సామర్థ్యం పెంపు తదితర అంశాలపై శిక్షణ కల్పించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. లయన్ బి.మధుసూదన్‌రెడ్డి, ఎన్వీ.రావు, ప్రవీణ్‌కుమార్, జగదీశ్వర్‌చారి,ఇ.రమేశ్,ఎన్.మనోహరచారి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.